క్లుప్తంగా

'ఉపాధి' చెల్లింపులు రూ.2.69 కోట్లు



రెంజల్(బోధన్): ఉపాధి హామీ ద్వారా రెంజల్ మండలంలోని ఆయా గ్రామాల్లో 287 పనులు చేపట్టి రూ.2కోట్ల 69 లక్షలు కూలీలకు చెల్లించామని డీఆర్డీవో సాయాగౌడ్ తెలిపారు. అలాగే రూ. కోటి 7లక్షలతో రోడ్లు, డ్రెయినేజీలు తదితర 26 పనులు చేపట్టినట్లు వివరించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం 2023 – 24 సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ ప్రజావేదికను నిర్వహించారు. సామాజిక కార్యకర్తలు ఆయా గ్రామాల నివేదికలను చదివి వినిపించారు. కొన్ని గ్రామాల్లో పనులు చేసిన కూలీలకు సాంకేతిక సమ స్యల కారణంగా చెల్లింపులు జరగలేదని, మరికొన్ని గ్రామాల్లో అదనపు చెల్లింపులు జరిగాయని తేలింది. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, సామాజిక తనిఖీ అధికారులు అంజద్‌అలీ, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

బాల్కొండ: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో విజయ్‌భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంఈవో రాజేశ్వర్‌తో కలిసి మండలంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట పాత్రలను శుభ్రంగా కడిగిన తరువాతనే వంట చేయాలని సూచించారు. భోజన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక



బాల్కొండ: కామారెడ్డి జిల్లా గాంధారి మండలం సోమారం తండాకు చెందిన శ్రీనాథ్ జాతీయ కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షుడు లింగయ్య, ప్రధాన కార్యదర్శి గంగాధర్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన అంతర్ జిల్లా చాంపియన్ షిప్ కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడన్నారు. ఈ నెల 20 నుంచి ఒరిస్సాలో నిర్వహించే జాతీయ కబడ్డీ పోటీల్లో శ్రీనాథ్ పాల్గొంటారని పేర్కొన్నారు.

ఘనంగా పడగల్ స్కూల్ వార్షికోత్సవం



వేల్పూర్: మండలంలోని పడగల్ హైస్కూల్ వార్షికోత్సవం, ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎం రాంచందర్ మాట్లాడుతూ ఎస్సెస్సీ విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు మంచిపేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జలంధర్,నారాయణ, శంకర్, దాస్, రాజేశ్వర్, సుమలత, గోదావరి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

రుద్రూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని, పరిసరాలను మంగళవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ పరిశీలించారు. పట్టభద్రుల ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. రుద్రూర్ ఎస్సై సాయన్న, మండల అభివృద్ధి అధికారి సురేష్ బాబు ఉన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

మాక్లూర్: గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి డిప్యూటీ తహసీల్దార్ పద్మకు వినతిపత్రం అందజేశారు. న్యూడెమోక్రసీ మండల నాయకులు సిర్రం శంకర్, ర్యాపని గంగాధర్, శ్రీనివాస్‌రెడ్డి, సరోజన ఉన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ సమీపంలో వామపక్షాల నాయకులు బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు సూర్య శివాజీ, లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఖాజా మొయినుద్దీన్‌లు మాట్లాడారు.

అమృత్ 2.0 ప్రణాళికలో ఆర్మూర్

- పట్టణ అభివృద్ధికి డ్రోన్ సర్వే
- మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- జీఐఎస్ మ్యాపింగ్‌తో భూ ఆక్రమణల గుర్తింపు
- రానున్న మరిన్ని నిధులు



డ్రోన్ సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 బృహత్ ప్రణాళిక కింద 50 వేల నుంచి లక్ష లోపు జనాభా కలిగిన 20 పట్టణాలను అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేసింది. ఇందులో భాగంగా ఈ జాబితాలో ఆర్మూర్ పట్టణానికి చోటు దక్కింది. ఈ పథకం కింద కేంద్ర సర్వే అధికారులు పట్టణంలో డ్రోన్ ద్వారా సర్వేను ప్రారంభించారు.

డ్రోన్ సర్వే ముఖ్య ఉద్దేశం

పట్టణ మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తారు. రోడ్లు, డ్రెయినేజీలు, చెరువులు, భవనాలు, ప్రభుత్వ కార్యాలయాల జీఐఎస్ మ్యాపింగ్ చేస్తారు. పట్టణంలో మ్యాపింగ్‌తో భూ ఆక్రమణలను గుర్తిస్తారు. పట్టణానికి అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు. ఈపట్టణంలోని ప్రతి అంశాన్ని డ్రోన్ ద్వారా వీడియో రికార్డు చేస్తారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం భవిష్యత్తులో భూ కబ్జాలు, రహదారి మార్పులు, అభివృద్ధి ప్రణాళికలు సులువుగా గుర్తించవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా రెండు బృందాలు సర్వే పని చేస్తున్నాయి.

సర్వే విశేషాలు..

ఆర్మూర్‌లో ప్రత్యేక బృందం ఫిబ్రవరి 12న సర్వే ప్రారంభించింది, ఈ సర్వే మార్చి 1 వరకు కొనసాగుతుంది. పట్టణం 20 ఏళ్ల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నారు. సునిశితమైన డేటా పొందేందుకు డ్రోన్ సర్వేను చేపడుతున్నారు.



సమాచారాన్ని కంప్యూటర్‌లో పరిశీలిస్తున్న రాజు

ఆర్మూర్ పట్టణ పరిధి..

36 వార్డులు, 46 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం (సుమారు 11,350 ఎకరాలు), పట్టణంలోని ప్రతి భవనం, రహదారులు, చెరువులు లాంటి అంశాలు సర్వేలో లెక్కలోకి వస్తాయి.

డ్రోన్ సర్వే 11 రోజుల్లో పూర్తి



ఉమ్మడి జిల్లాలో ఆర్మూర్ పట్టణం అమృత్ 2.0 పథకంలో చోటు దక్కింది. ఈ సర్వేతో మాస్టర్ ప్లాన్ రూపొందించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తాం. దీంతో పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు వస్తాయి.

– రాజు, మున్సిపల్ కమిషనర్,ఆర్మూర్

చదువుతోనే భవిష్యత్తు



మాట్లాడుతున్న బోధన్ ఏసీపీ శ్రీనివాస్

రెంజల్(బోధన్): చదువుతోనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. మంగళవారం మండలంలోని నీలా హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పినట్లు విద్యార్థులు నడుచుకోవాలన్నారు. వార్షిక పరీక్షలకు నెల రోజుల సమయం ఉందని, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంటూ పుస్తకాలతో కుస్తీపట్టాలని తెలిపారు. జీవితంలో పది, ఇంటర్ పరీక్షలు మన స్థితిగతులను మార్చే రోజులని గుర్తుచేశారు. మొదటి 25 సంవత్సరాలు చదువు కోసం కష్టపడితే మిగిలిన కాలాన్ని ఆనందంగా గడపవచ్చన్నారు. ఇంటర్ నుంచి చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వివరించారు. అలాగే ఎంఈవో ఆంజనేయులు, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శంకర్, మండల అధ్యక్షుడు సోమలింగంగౌడ్ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను అందించారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముందుగా సరస్వతిమాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మడిగెలకు వేలం పాట



మడిగెలకు వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని శ్రీ జంబిహనుమాన్ దేవస్థానం ఆవరణలో గల మడిగెలకు మంగళవారం ఈవో రవీందర్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. గాంధీరోడ్ పక్కన గల కాంప్లెక్ నంబర్ రెండు కింది భాగంలో ఒక మడిగె, కాంప్లెక్స్ నంబర్ 4లో గల పై భాగంలో 8 మడిగెలకు వేలం పాట నిర్వహించారు. మొత్తం 9 మడిగెలకు వేలం పాట చేపట్టగా.. కాంప్లెక్ నంబర్ 2లో గల మడిగెకు రూ. 3500, కాంప్లెక్ 4లో గల మడిగెలు రూ. 2300 లకు వేలంపాటదారులు దక్కించుకున్నారు. మిగిలిన మడిగెలకు త్వరలో మళ్లీ వేలం పాట నిర్వహిస్తామని ఈవో పేర్కొన్నారు. కార్యాక్రమంలో జంబి హనుమాన్ చైర్మన్ రేగుల సత్యనారాయణ, ఎండోమెంట్ అధికారి కమల, గోపి, సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి



ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

రెంజల్(బోధన్): పెండింగ్‌లో ఉన్న చెక్కుల చెల్లింపులు, జీపీల నిర్వహణకు నిధుల విడుదల వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్‌కు వినతిపత్రం అందించారు. ఆగస్టు నెల నుంచి ఐఎఫ్‌ఎంఎస్‌లో చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పంచాయతీల రోజు వారి నిర్వహణ చేయలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వేసవిలో తాగు నీటి సమస్య ముదరక ముందే నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యదర్శులు మహబూబ్ అలీ, శ్రీకాంత్, రాజేందర్‌రావ్, సాయిలు, రాఘవేందర్‌గౌడ్, నవీన్, కృష్ణ, సునీల్, సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

ఆహార కల్తీపై వినియోగదారులు చైతన్యవంతులు కావాలి



బోధన్‌లో మాట్లాడుతున్న సాంబరాజు చక్రపాణి

బోధన్: ఆహార కల్తీపై వినియోగదారులు చైతన్యవంతులు కావాలని వినియోగదారులు మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అన్నారు. ఆహార కల్తీ ముప్పు రోజు రోజుకు పెరుగుతోందన్నారు. మంగళవారం పట్టణకేంద్రంలోని గోసం బస్తీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సంఘం నేతృత్వంలో ఆహార కల్తీ–అయోడిన్, ప్లాస్టిక్ అంశంపై నిర్వహించిన చైతన్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పప్పు. ఉప్పు, వంట నూనెలు, ఇతర సరుకులు అన్ని ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. దీంతో మైక్రో ప్లాస్టిక్ కడుపులో చేరి వినియోగదారులు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందన్నారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనలను తయారీదారులు పాటించాలని సూచించారు.కార్యక్రమంలో ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సంఘం జిల్లా అ ధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెందోట అనిల్ కుమా ర్, సందు ప్రవీణ్, ప్రతినిధి వియన్ వర్మ, బోధన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్ చారి, అశోక్‌చారి, ప్రతినిధులు యాటకర్ల దేవేష్, గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్, సీడీపీవో జానకి, సూపర్‌వైజర్ రాధిక రాథోడ్, అంగన్‌వాడీ టీచర్ సరోజ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న యూత్ కాంగ్రెస్ శిక్షణ తరగతులు



సమావేశంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్

నందిపేట్(ఆర్మూర్): యూత్ కాంగ్రెస్ నాయకులకు యువ క్రాంతి భూనియాద్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈసమావేశానికి నందిపేట మండలం కుద్వాన్‌పూర్ గ్రామానికి చెందిన ఆర్మూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ నేతృత్వంలో సోనియమ్మ కుటీరంలో తెలంగాణ కార్యక్రమంలో భాగంగా సమావేశాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. మంగళవారం మూడో రోజు జరిగిన శిక్షణ తరగతుల సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి పాల్గొని యూత్ కాంగ్రెస్ నాయకులకు పలు సూచనలు ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాలికల చదువుపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి



మాట్లాడుతున్న బోధన్ సీడీపీవో పద్మ

ఎడపల్లి(బోధన్): బాలికల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్ట్ సీడీపీవో పద్మ అన్నారు. ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా భావించాలన్నారు. మండలంలోని జానకంపేట ఉన్నత పాఠశాలలో మంగళవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఉపాధ్యాయులు చెప్పిన బోధన అంశాలను చక్కగా విని విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. అంతకుముందు ఉన్నత పాఠశాల నుంచి గాంధీ చౌక్ వరకు విద్యార్థులు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో మండల పర్యవేక్షకురాలు విజయ రాణి, షీ టీం అధికారి స్వప్న, ఏఎస్ఐ ఇలియాస్, పాఠశాల హెచ్‌ఎం జ్యోత్స్న, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటే..

- విద్యా వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది
- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్‌టౌన్(బోధన్): బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటే అని, బీఆర్‌ఎస్ పార్టీని కాపాడేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతుందని విమర్శించారు. మంగళవారం పట్టణంలోని మహాలక్ష్మి కల్యాణ మండపంలో పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధితో ఉందన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు చెల్లించాలని వినతి

ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల ప్రతినిధులు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల నిధులు విడుదల చేయించాలని సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వచ్చే వారంలో బకాయిల్లో 25 శాతం విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉర్దు అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్, డీసీసీ డెలిగెట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తలారి నవీన్, నాయకులు నరేందర్, పట్టభద్రులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం

ఎడపల్లి(బోధన్): రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నిజామాబాద్ నుంచి బోధన్ వెళ్తున్న క్రమంలో ఎడపల్లిలో రైతులను కలిసి మాట్లాడారు. వరి పంట ఏ దశలో ఉన్నాయో అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎడపల్లితోపాటు ఇబ్రహీంపూర్ శివార్లలో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు మెటల్ రోడ్ల నిర్మాణం చేపడుతామన్నారు.తాగు, సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధికి పాటుపడే నాయకులను గెలిపించుకోవాలన్నారు. త్వరలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, యు వజన కాంగ్రెస్ నాయకులు ఐరేండ్ల నవీన్, నాయకులు డల్లా సురేష్ రైతులు, చిట్టపు హన్మాండ్లు, బొప్పపురం అబ్బులు, హబీబ్, కరోళ్ల గంగారాం తదితరులున్నారు.

టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి భౌతిక రసాయన శాస్త్రం టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీలకు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మోడల్ స్కూల్ పాఠశాలకు చెందిన రతన్‌వీర్, మెండోరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన హర్షిత, హర్షిణిలు జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈవిద్యార్థులకు పెర్కిట్ హెచ్‌ఎం శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్‌పీఎస్టీ నాయకులు శివ ప్రసాద్, రఘునాథ్, పోచన్న, గంగాధర్, గంగామోహన్, కరణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



కమ్మర్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన సదిరెం మురళికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ)ను స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం అందజేశారు. ఎల్‌వోసీ మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రవి, బుచ్చన్న, నర్సయ్య, బుచ్చి మల్లయ్య, ప్రసాద్, పాషా, శ్రీను, శైలేందర్ పాల్గొన్నారు.

బాలికలు చదువును మధ్యలో ఆపొద్దు



అవగాహన కల్పిస్తున్న అధికారులు

డొంకేశ్వర్(ఆర్మూర్): బాలికలు ఎన్ని ఆటంకాలు ఎదురైనా సరే చదువును మాత్రం ఆపకూడదని ఐసీడీఎస్ అధికారులు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాస్యత, లింగ సమానత్వం, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ అన్నపూర్ణ, పుష్ప, జమ్రు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎస్‌ఎంలు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – నిదురించు జహాపనా(తెలుగు)-12.55, లైలా (తెలుగు)- 3.30 9.00, బ్రహ్మానందం(తెలుగు)-6.10, ఛావా(హిందీ)-9.15
- స్క్రీన్-2 – కెప్టెన్ అమెరికా - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
- స్కీన్-3– లైలా -10.20, 1.10, 7.00, 9.50, సంక్రాంతికి వస్తున్నాం -4.00
- స్కీన్-4 తండేల్(తెలుగు) - 10.00, 1.05, 4.10, 7.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఛావా(హిందీ)- 11.00, 1.40, 10.20, తండేల్(తెలుగు)-4.35, 7.30
- స్క్రీన్-2 తండేల్(తెలుగు)-11.00,1.45,7.40, 10.20 -ఛావా(హిందీ)-4.30
- స్క్రీన్-3 లైలా(తెలుగు)-10.45,1.45,7.35, 10.20, బ్రహ్మ ఆనందం(తెలుగు)- 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 కెప్టెన్ అమెరికా(తెలుగు)-10.45, 7.20 లైలా(తెలుగు)-1.25, తండేల్(తెలుగు)-4.15, 10.00
- స్క్రీన్-2 ఛావా(హిందీ)-10.00, 4.00, 10.25 కెప్టెన్ అమెరికా(3డీ తెలుగు)-1.20 తండేల్(తెలుగు)-7.25
- స్క్రీన్-3 తండేల్(తెలుగు)-10.30, నిదురించు జహాపన(తెలుగు)-1.35, లైలా(తెలుగు)-4.10, ఛావా(హిందీ)-7.00, సనమ్ తేరి కసమ్(హిందీ)-10.20
- స్క్రీన్ -4 తల(తెలుగు)-10.55, సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-1.35, 7.40 - బ్రహ్మ ఆనందం(తెలుగు)-4.35 లైలా(తెలుగు)-10.40

- లలితామహల్ తండేల్(తెలుగు)
- దేవి లైలా (తెలుగు)
- నటరాజ్ ఛావా(హిందీ)
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,200	వెండి(కిలో)	1,05,000
22 క్యారెట్స్	81,400		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

సంక్షిప్తం

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టం జీవన్ మంగళవారం రూ.16 వేల విలువ గల మైక్ సెట్‌ను అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో రాజ గంగారాం, ఇన్‌చార్జి హెచ్‌ఎం జగదీశ్‌కు మైక్ సెట్‌ను అందించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణారెడ్డి, చిన్నయ్య, అరుంధతి, అర్పిత, కృష్ణ, చైతన్య, రాము, రాజేష్, సిబ్బంది పుష్ప, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యాదర్శి సూర్యశివాజీ అన్నారు. పట్టణంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వెంకటేష్, ప్రిన్స్, రాహుల్, లక్ష్మీ, లావణ్య, గంగామణి, పద్మ, జామున తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

రుద్రూర్: బీజేపీ మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నీలం చిన్న రాజు పిలుపునిచ్చారు. రుద్రూర్ మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిలతో ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, నియోజకవర్గ టీచర్స్‌ఎమ్మెల్సీ ఇన్‌చార్జి మోహన్ రెడ్డి, పార్టీ మండల సీనియర్ నాయకులు పార్వతిమురళి, ప్రశాంత్ గౌడ్, వి. మురళి, మండల ప్రధాన కార్యదర్శి వడ్ల సాయినాథ్, గణేష్, వినోద్‌కుమార్, సాయికుమార్, రాజేష్, అనిల్, విజయ్, నిఖిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభకు తరలిన పీఎంపీ, ఆర్‌ఎంపీలు

కమ్మర్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల పీఎంపీ, ఆర్‌ఎంపీలు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో జరగనున్న 'హలో ఆర్‌ఎంపీ చలో హైదరాబాద్ ఆత్మగౌరవ సభకు మంగళవారం తరలివెళ్లారు. ఈసందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 1273 జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చిన ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పీఎంపీ, ఆర్‌ఎంపీలపై మెడికల్ కౌన్సిల్ దాడులను నిలిపి వేసి, కేసులను ఎత్తివేయాలని కోరారు. పీఎంపీలు శ్రీరాముల నర్సయ్య, కొత్తపల్లి భాజన్న, సురుకుట్ల నరేష్, సాయిప్రసాద్, శివ, మురళి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ఆర్మూర్‌టౌన్ : పుర ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ అన్నారు. పట్టణంలోని 14వ వార్డులో ఆయన పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడి, పొడి, చెత్తను ఇంట్లోనే విడదీసి మున్సిపల్ చెత్త వాహనానికి ఇవ్వాలని సూచించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899